# ఆల్ యూనియన్స్ & అసోసియేషన్స్ ఆఫ్ బి ఎస్ ఎస్ ఎల్ , తెలంగాణ సర్కిల్ .

**సర్క్యులర్ నం.1/2019 తేదీ 10-2-2019.**

**2019 ఫిబ్రవరి 18, 19, 20 మూడు రోజుల సమ్మెని జయప్రదం చేయండి.**

ఫిబ్రవరి **11** నుండి **15** వరకు వీధి సమావేశాలు, ప్రెస్ కాన్ఫరెన్సులు నిర్వహించండి, అన్ని రాజకీయ పార్టీలను కలిసి మద్దతు కోరండి.

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

01-02-2019 న ఢిల్లీలో జరిగిన ఏయుఏబి సమావేశం, డి ఓ టి మరియు బి ఎస్ ఎన్ ఎల్ అధికారులతో జరిగిన చర్చలపై సమీక్షించింది. మన డిమాండ్స్ పరిష్కారం విషయంలో చెప్పుకోతగిన పురోగతి లేదని నిర్ధారించంది. ఈ పరిస్థితిలో బి ఎస్ ఎన్ ఎల్ పునరీద్ధరణకి అవసరమయిన మరి కొన్ని డిమాండ్స్ కూడ చేర్చి డి ఓ టి మరియు బి ఎస్ ఎన్ ఎల్ కు సమ్మె నోటీసు నివ్వాలని తీర్మానించింది. సమ్మెకి ముందు ప్రజలను, రాజకీయ పార్టీలను కలిసి మద్దతు కోరేందుకు కార్యక్రమాన్ని నిర్ణయించింది. ఈ ప్రకారమే 1-2-2019 న సమ్మె నోటీసునిచ్చింది. ఈ నోటీసు ప్రకారం బి ఎస్ ఎన్ ఎల్ నాన్ - ఎగ్జిక్యూటివ్ లు మరియు ఎగ్జిక్యూటివ్ లు అందరూ 2019 ఫిబ్రవరి 18 నుండి 20 వరకు మూడు రోజులు సమ్మె చేయాలి.

<u>డిమాండ్స్</u> :

1. 15 శాతం ఫిట్మెంట్ తో వేజ్ రివిజన్ చేయాలి.
2. బి ఎస్ ఎన్ ఎల్ మేనేజిమెంటు చేసిన ప్రతిపాదన ప్రకారం బి ఎస్ ఎన్ ఎల్ కు 4 జి స్పెక్ట్రమ్ కేటాయించాలి.
3. పెన్షన్ రివిజన్ నుపే రివిజన్ తో సంబంధం లేకుండా చేస్తామని మంత్రిగారు ఇచ్చిన హామీని అమలు చేయాలి. బి ఎస్ ఎన్ ఎల్ పెన్షనర్సుకు 1-1-2017 నుండి పెన్షన్ రివిజన్ చేయాలి.
4. ప్రభుత్వ రూల్సు ప్రకారం పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లింపుకు బి ఎస్ ఎన్ ఎల్ కు అనుమతించాలి.
5. 2 వ పే రివిజన్ కమిటీలో వదలి వేయబడిన సమస్యలను పరిష్కరించాలి.
6. (ఎ) ఇంకేమాత్రం ఆలస్యం చేయకుండా బి ఎస్ ఎన్ ఎల్ మేనేజిమెంటు ప్రతిపాదించిన ల్యాండ్ మేనేజిమెంటు పాలసీని ఆమోదించాలి.

   (బి) బి ఎస్ ఎన్ ఎల్ ఏర్పడే సందర్భములో కేంద్ర మంత్రివర్గం ఇచ్చిన హామీ ప్రకారం డిఓటి ఆధీనములోనున్న ఆస్తులన్నింటిని బి ఎస్ ఎన్ ఎల్ కు బదిలీ చేయాలి. ఇందుకు అవసరమయిన మ్యూటేషన్ ను వెంటనే చేసి ఆస్తుల బదిలీ కార్యక్రమాన్ని ప్రాసెస్ చేయాలి.

7. (ఎ) బి ఎస్ ఎన్ ఎల్ ఏర్పడే సందర్భంలో మంత్రివర్గ ఉపసంఘం చేసిన నిర్ణయం ప్రకారం బి ఎస్ ఎన్ ఎల్ ఆర్థిక పటిష్టతని గ్యారంటీ చేయాలి.

(బి) బ్యాంకుల నుండి అప్పు తెచ్చుకునేందుకు బి ఎస్ ఎన్ ఎల్ చేసిన ప్రతిపాదనలకు మద్దతుగా "లెటర్ ఆఫ్ కాన్ఫిడెన్స్ " ను ప్రభుత్వం ఇవ్వాలి

(సి) బి ఎస్ ఎన్ ఎల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ వెకెన్సీలన్నింటిని వెంటనే భర్తీ చేయాలి.

8. మొబైల్ టవర్స్ నిర్వహణను అవుట్సోర్సింగ్ కు యివ్వాలని బి ఎస్ ఎన్ ఎల్ మేనేజిమెంటు చేసిన ప్రతిపాదనను రద్దుచేయాలి.

నాన్ ఎగ్జిక్యూటివ్ మరియు ఎగ్జిక్యూటివ్ లందరూ సమ్మెలో పాల్గొనే విధముగా ప్రచారం జరగాలి. సమ్మెలో పాల్గొనేందుకు ఉద్యోగులను, అధికారులను సమీకరించేందుకు మరియు ప్రజల, రాజకీయ పార్టీల మద్దతును విస్తృత స్థాయిలో సాధించేందుకు ఈ క్రింది కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది.

**<u>పోరాట కార్యక్రమం</u>**

- 11 -15 ఫిబ్రవరి ఐదు రోజులు వీధి సమావేశాలు - ప్రజల మద్దతు కోసం విజ్ఞప్తి.
- 12 - 13 తేదీలలో సర్కిల్ మరియు జిల్లా స్థాయిలలో ప్రెస్ మీట్స్ .
- 15-2-2019 న కుటుంబ సభ్యులతో సర్కిల్ , జిల్లా కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించాలి.
- అన్ని రాజకీయ పార్టీలను కలిసి మెమోరాండం ఇచ్చి, మన పోరాటానికి మద్దతు కోసం విజ్ఞప్తి.
- ఏ యు ఏ బి ఉమ్మడి సమావేశాలు నిర్వహించాలి.
- 18, 19, 20 ఫిబ్రవరి 2019 న మూడు రోజుల సమ్మె.

ఆలిండియా ఏయుఏబి ఇచ్చిన ఈ పిలుపును మన సర్కిల్ లో జయప్రదముగా అమలు చేయాలని 6-2-2019 న హైదరాబాద్ లో జరిగిన ఏయుఏబి బహిరంగ సభలో అన్ని యూనియన్ల , అసోసియేషన్ల జిల్లా కార్యదర్శులకు సర్కిల్ కార్యదర్శులు విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం అన్ని జిల్లాలలో వెంటనే జిల్లా ఏయుఏబి సమావేశాలు నిర్వహించి సమైక్యముగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

అభినందనలతో..

(J. SAMPATH RAO)
CS - BSNLEU

Circle Secretary
NFTE BSNL

(G. Ramesh)
C/S SNEA.

SYED BASHA VALI
ACS AIBSNLEA

AIGETOA

S. Yellaiah C/S
BSNL ATM

C/S BSNL O.A